విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 25, ఏప్రిల్ 2025

8 పేజీలు

ఉగ్రదాడిలో మృతులకు సిపిఐ ఆధ్వర్యంలో నివాళి వార్త-2లో

యూట్యూబ్‌లో అన్నమయ్య సంకీర్తనలు

- టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు

విశాలాంధ్ర-తిరుపతి: పద కవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనలను ప్రజలందరికీ, ముఖ్యంగా యువతకు యూట్యూబ్ ద్వారా చేరువ చేయాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో ఈవో, వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఇప్పటికే పరిష్కరించబడిన అన్నమయ్య సంకీర్తనలను ఎస్వీబీసీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసి, వారి సలహాలు, సూచనలతో వేగవంతంగా సంకీర్తనలను యూట్యూబ్‌లో ఉంచేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. తిరుపతిలోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న ఇంజినీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వేసవి సందర్భంగా టిటిడి స్థానిక ఆలయాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, భక్తుల అధిక రద్దీ నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై జేఈఓ వీర బ్రహ్మంకు పలు సూచనలు చేశారు. టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలోని వివిధ ప్రాజెక్ట్‌లలో జరుగుతున్న కార్యక్రమాలపై అధికారులతో ఆయన చర్చించారు. అనంతరం తిరుపతిలోని ఆరోగ్య విభాగం, శ్వేత, టీటీడీ కొనుగోళ్ల విభాగం, స్విమ్స్, విద్యా, వైద్యం, తదితర విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వేద విశ్వవిద్యాలయం విసి శ్రీ రాణి సదాశివమూర్తి, ఎఫ్ ఎ అండ్ సిఏవో బాలాజి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆశతో వచ్చా.. నిరాశగా వెనుదిరుగుతున్నా..

- నాసిరకమైన పనులపై మండిపడ్డ కలెక్టర్
- మీ ఇంట్లో అయితే ఇలా వదిలేస్తారా...
- ఇంత నిరలక్ష్యమా...
- ఆరోగ్య కేంద్రం తనిఖీలో అధికారులు పనీతీరుపై అసంతృప్తి
- నేను వచ్చానా...లైట్లు వెలగవా...
- మంజూరైన నిధులు ఏమయ్యాయి

విశాలాంధ్ర-దొరవారిసత్రం

దొరవారిసత్రం మండల కేంద్రంలోని ఏకోలు గ్రామ సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలికల హస్టల్‌ను గురువారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు 18 లక్షల రూపాయిలతో వసతి గృహాల మరమ్మ తులకు కోసం నిధులు మంజూరు అయి పనులు చేస్తున్నారు. ఈ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అక్కడ ఏర్పాటు చేస్తున్న పనులు, అక్కడ ఏర్పాటు చేసిన వివిధ వస్తువులపై కలేక్టర్ సాంఘిక సంక్షేమ ఇంజనీర్లు అధికారులపై మండి పడ్డారు. గదుల తలుపులు, అదే విధంగా గదులో ఉన్న లైట్లు, ఫ్యాన్లు, ముఖ్యంగా నాసిరక మైన వస్తువులతో మరమ్మతులు చేస్తున్నారని అధికా రులపై మండిపడ్డారు. ప్రతిదీ క్రమేనా మార్చాలన్నారు. మీ ఇంట్లో అయితే ఈ విధంగా పనులు చేయిస్తారా అంటు అధికారులను నిలదీ శాడు. నాసిరకమైన వస్తువులను తొలగించి నాణ్యమైన పనులు చేయించకపోతే వేటు తప్పదు అన్ని హెచ్చరించారు. అక్కడ ప్రతి గదులను అయిన క్షుణంగా పరిశీలించారు. అనంతరం బాలికలకు వసతి, తిండి, నీరు తదితర మౌలిక వసతులలో రాజీ పడేది లేదని, నాణ్యంగా లేకపోతే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. విద్యార్ధులకు చదువుతోపాటు కనీస మౌలిక వసతులు ఉండాలన్నారు.

ఆరోగ్య కేంద్రంలో ....

దొరవారిసత్రం ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్యాధికారుల పనితీరుపై జిల్లా కలెక్టర్‌కు పలువురు ఫిర్యాదు చేశారు. ముందుగా ఆరోగ్య కేంద్రంలోని ఓపి, ప్రసూతి, రక్త పరీక్షల ల్యాబో రేటరి, మందుల నిల్వ రూములను జిల్లా కలేక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మెరుగైనా వైద్య సేవలను అందించాలన్నారు. అయితే డీవిసత్రం ఆరోగ్య కేంద్రంలో సరైనా లైట్లు, ఫ్యాన్లు పనిచేయక పోవడంతో కలెక్టర్ వైద్యాధికారులపై మంజూరు అయిన నిధులను ఏం చేశారు అంటూ మండిపడ్డారు. అదే విధంగా ఈ వైద్యాధికారులు పనితీరుపై ఫిర్యాదులు అంద డంతో ప్రభుత్వం నుండి జీతాలు తీసుకుంటూ మీ సొంత ప్రైవేట్ క్లీనిక్‌లో పనిచేస్తారా పద్దతి మార్చుకోకపోతే చర్యలు తప్పవు అన్ని హెచ్చరించారు. డీవిసత్రం ప్రభుత్వ ఆసుప్రతిలో ప్రసావాలు జరగడం లేదు ఇంకా కూడా మీరు మీ సేవలను మెరుగు పరుచుకోకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామ న్నారు. వీరితోపాటు సూళ్లురుపేట ఆర్‌డీవో కిరణ్మయి, తహశీల్దార్ శైలకుమారి, ఎంపీడీవో గోవర్ధానా, వైద్యాధికారి చైతన్య తదితరులు ఉన్నారు.

సంక్షేమ హాస్టళ్ళ మౌలిక వసతులకు రూ.6 కోట్లు మంజూరు

జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తడ: రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ళ మౌలిక వసతులకు ఆరు కోట్లరూపాయలు మంజూరు చేసిందని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం తడ మండలంలోని తడ బిసి బాలుర హాస్టల్ను అయిన తనిఖీ చేశారు. జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టల్ తో పాటు ట్రైబల్ వెల్ఫేర్, బి.సి వెల్ఫేర్ హాస్టళ్ళ లో ఉన్న పిల్లలకి మంచి సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి మేజర్ మరియు మైనర్ రిపేర్స్ కు అన్ని డిపార్ట్మెంట్ లకు కలిపి రూ.6 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలియజేశారు. అదనంగా కావలసిన సౌకర్యాల కొరకు జిల్లా స్థాయిలోనే గత నెల సి.ఎస్.ఆర్, బి.ఎం.ఎఫ్, ఎం.పి లాడ్స్ నిధులను రూ.25 కోట్లు అదనంగా సమకూర్చి సాంక్షన్ చేయడం జరిగిందని అన్నారు. వేసవి సెలవులు పూర్త అయ్యి పిల్లలు తిరిగి స్కూల్‌కి జాయిన్ అయ్యే లోపు జూన్ లోపు పనులన్నీ కూడా వేగవంతం చేసి పూర్తయ్యేలా చూడాలని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లకు ఆదేశాలు ఇచ్చియున్నామని తెలిపారు. అందులో భాగంగా బేసిక్ డెవలప్మెంట్ క్రింద టాయిలెట్స్ ఆర్వో వాటర్ ఫ్యాన్లు లైట్లు దోమలు రాకుండా కిటికీలకు మెష్ లను కవర్ చేయడం, చాలా హాస్టల్లు పాడుబడిపోవడం వల్ల పెచ్చులూడి క్రిందపడి పోయే పరిస్థితుల్లో వున్న వాటికి రూఫ్ ట్రీట్మెంట్ కూడా చేయడం జరుగుతుందని అన్నారు. వంట గదులు కూడా పరిశుభ్ర వంటగదులుగా ఉండేందుకు వాటిని కూడా నిర్మించి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు అందులో భాగంగానే నేడు హాస్టల్ల ను పరిశీలించడం జరుగుతోందని అనుకున్న -2లో.

ఉపముఖ్యమంత్రికి స్వాగతం పలికిన కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: పహల్గాం టెర్రరిస్ట్ దాడి దుర్ఘటనలో అసువులు బాసిన కావలిలోని మధుసూదన్ రావు పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం విశాఖపట్నం వెళ్ళే నిమిత్తం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి సాదర స్వాగతం పలకగా వారు విమాన మార్గం ద్వారా విశాఖ పట్టణానికి ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లారు.

రూ.6 కోట్లు మంజూరు

(మొదటి పేజీ తరువాయి) దానికంటే కొన్ని సమస్యలు ఉన్నాయని ఇంజనీర్లు ఇంకా బెటర్ వర్క్ చేయవలసి ఉందని ఒకసారి తనిఖీ చేసి ఇంకా నాణ్యతగా పనులు చేపట్టే విధంగా సూచనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు సూళ్ళూరు పేట నియోజక వర్గంలో పిజిఆర్ఎస్‌లో ఏవైతే మనకు రెవెన్యూ సమస్యలు వస్తున్నాయో వాటిని గుర్చి ఆర్.డి.ఓని కలిసి చర్చించడం జరిగిందని, తడ మండలంలో వస్తున్న రెవెన్యూ సమస్యలను కూడా తెలుసుకోవడం జరిగిందని, అలాగే కొన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్ లను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి తడ తాసిల్దార్ శరత్ బాబు, ఎంపీడీవో విజయ్ కుమార్ ఏపీ ఈడబ్ల్యు ఐ డి సి బాలసుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: మండల ప్రజా పరిషత్, సూళ్లూరుపేట కార్యాలయం నందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అల్లూరు అనీల్ కుమార్ రెడ్డి అధ్యక్షన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు జరపడం జరిగినది ఈ కార్యక్రమము లో శ్రీ ఏ వి మురళి కృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సూళ్లూరుపేట వారు,వి నందకిశోర్, ఏ ఈ పి ఆర్, సూళ్లూరుపేట వారు, శ్రీ యన్ లక్ష్మి నారాయణ, ఏపీవో మరియు అందరు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొనడం జరిగినది, తదుపరి పంచాయతీ కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు సన్మానం చేయడం జరిగినది.

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట లోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎంపీడీవో సురేష్ బాబు, నాయుడుపేట తహసిల్దార్ రాజేంద్ర, ఆయా పంచాయతీల సర్పంచులు పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, ఈ కార్యక్రమంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీలలోనే పరిపాలన కొనసాగే విధంగా చట్టాన్ని తీసుకొచ్చి పంచాయతీల అభివృద్ధికి దోహదపడే ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామంటూ తెలిపిన పలువురు అధికారులు.

రోడ్డు ప్రమాదంలో అపాచీ కార్మికుడు మృతి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట హోలీ క్రాస్ సర్కిల్ జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదంలో అపాచీ కార్మికుడు మాయారి సురేంద్ర 32 సంవత్సరాలు మృతి చెందిన ఘటన గురువారం చోటు చేస్తుంది. దొరవారిసత్రం మోదుగులపాలెం గ్రామానికి చెందిన మాయారి సురేంద్ర అపాచీ పరిశ్రమకు తన బైకుపై వెళుతుండగా హోలీ క్రాస్ సర్కిల్ జంక్షన్ వద్ద ముందు వెళు తున్న అపాచీ పరిశ్రమ బస్సు హఠాత్తుగా బ్రేకులు వేయడంతో బైక్ పై వస్తున్న సురేంద్ర బస్సును తప్పించుకోగా వెనకనే వస్తున్న మరో లారి సురేంద్రని ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోని మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వాసుపత్రి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై రాజశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం నారా యణవనం మండల కేంద్రంలోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద పుత్తూరు చెన్నై జాతీయ రహదారి వద్ద గురువారం సాయంత్రం నారాయణవనం ఎస్సై రాజశేఖర్ రెడ్డి వాహనాలను తనిఖీ చేయడం జరిగింది ఈ తనిఖీల్లో భాగంగా ఆటోలకు సక్రంగా రికార్డర్ లేనందున జరిమాణం వేస్తూ మోటార్ సైకిల్ వాహనాలను కూడా రికార్డులు పరిశీలించి సక్రంగా లేనందున ధర్మం వేస్తున్నారు. అదేవిధంగా అతి వేగంగా నడపరాదని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆశీర్వాదం వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-వెంకటగిరి: విద్యార్థుల తల్లిదండ్రులు మైనర్ విద్యార్థులకు ద్విచక్ర వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని గూడూరు డి.ఎస్.పి గీతాకుమారి తెలిపారు వెంకటగిరి లో సిఐ వెంకటరమణ ఎస్సై సుబ్బారావు స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చిన ఆమె ఇప్పటివరకు పది ఆటోలు సీజ్ చేసామని వాటిలో ఐదు వరకు మ్యూజిక్ సౌండ్ బాక్సులు ఉన్నట్లు గుర్తించి వాటిని తొలగించామన్నారు ఆటో డ్రైవరు అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు పట్టణంలోని ట్రాఫిక్ సమస్యను గుర్చి అధ్యయనం చేశారు త్వరలోనే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపిస్తామని తెలిపారు త్రిబుల్ డ్రైవింగ్ రాత్రి 10:30 తర్వాత ట్రైనింగ్ నిర్వహిస్తే వాహనాలను స్వాధీనం చేసుకుంటామని లైసెన్సులు రద్దు చేస్తామని అధిక మొత్తంలో ఫైల్లు ఇస్తామని హెచ్చరించారు వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాల్సిందేనని కేసులు కట్టి కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు

కుటుంబ ఆర్థిక ఎదుగుదలలో మహిళలదే కీలకపాత్ర

విశాలాంధ్ర-పాకాల: సమాజం లోని ప్రతి కుటుంబం ఆర్థిక ఎదుగుదలలో మహిళలే కీలక మని ఈ విషయాన్ని ప్రతి మహిళా గుర్తుంచుకోవాలని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పేర్కొన్నారు. గురువారం పాకాల మండలం లోని దామలచెరువు, మరియు రమణయ్యా గారి పల్లెలలో పులివర్తి సుధా రెడ్డి ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు. మహిళల ఆర్థిక ఎదుగుదల కోసం కూటమి ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పించిందని టైలరింగ్ శిక్షణ ఇందులో ఒకటని గుర్తు చేశారు. టైలరింగ్ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న మహిళ లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి పద్మజా రెడ్డి, ఈ ఓ ఆర్ డి శశిరేఖ, సర్పంచ్ సునీత, పంచాయతీ కార్యదర్శులు మహేశ్వరి, ఆబిద్ భాషా, ఏపీఎం మోహన్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పాల్ టాబ్స్ పంపిణీ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: జిల్లా పరిషత్ పాఠశాల పద్మావతి పురం నందు తిరుపతి జిల్లాకు సంబంధించి ఏపీఆర్ఎస్, ఏపీఎంఎస్, ఏపీ టిడబ్ల్యు ఆర్ఎస్ పాఠశాలలకు, ఒకేషనల్ పాఠశాలకు జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ టాబ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్ తో ఏర్పాటు చేయబడిన సమావేశంలో పాఠశాలలో వృత్తివిద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డిప్యూటీ ఈవో బాలాజీ, సమగ్రశిక్ష సీఎంఓ సురేష్, జిల్లా పాల్ నోడల్ అధికారి రుక్మాంగద, జిసిడిఓ పుష్ప, ఏఎస్ఓ సారధి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-వి.కోట: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి శివశంకర్ ల ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీల్లో కల్పించిన మౌలిక వసతులపై అలాగే చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు వైకాపా రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజు, వార్డు సభ్యులు కుమార్ రాజు, వేణు, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా 8వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్ 8వ వార్షికోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథి శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి, శ్రీకాళహస్తి ఎంఈఓ లు భువనేశ్వరి విచ్చేసి వార్షికోత్సవ వేడుకల్లో పాలుపంచుకున్నారు. అనంతరం ఈ సంవత్సరము పదోతరగతిలో అధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలయ్య, పాఠశాల కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడిలో మృతులకు సిపిఐ ఆధ్వర్యంలో నివాళి

విశాలాంధ్ర-చిత్తూరు: కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడుల్లో తూటాలకు బలి అయిన వారికి సిపిఐ, ఏఐటియుసి, ముస్లిం ఐక్యవేదిక మహిళా సమైక్య ఆధ్వర్యంలో చిత్తూరులోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి పిరికిపంద చర్యని ఖండించారు. ఉగ్రవాదులు అమాయకులను టార్గెట్ గా చేసుకొని కాల్చి చంపడం దారుణం అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉగ్రముకులను ఏరివేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. ఉగ్రవాదం పై పోరుకు యావత్ దేశం కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు మణి, దాసరి చంద్ర,రమాదేవి, విజయ్ కుమార్,ముస్లిం ఐక్యవేదిక నాయకులు రషీద్,చౌకత్ బాషా, మహిళా సమైక్య నాయకులు కుమారి కవిత,లతా రెడ్డి, రఘు, జయశంకర్, వినాయక, సుభాషిని, చిత్ర, రమణి, బుల్లెమ్మ, వినోద్, ఈశ్వర్, రంజిత్, షఫీ, భాష తదితరులు పాల్గొన్నారు.

శ్రీదుర్గ మృతి పై న్యాయవిచారణ చేపట్టాలి

విశాలాంధ్ర- చిత్తూరు: తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మహిళా విభాగ కార్యదర్శి శ్రీ దుర్గ మృతికి ముమ్మాటికి కార్పొరేట్ వైద్యశాల అయిన అపోలో వైద్యుల నిర్లక్ష్యమే కారణమని శ్రీ దుర్గ తండ్రి జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు పి షణ్ముగం పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక ఏ ఎస్ ఎం మున్సిపల్ కాంప్లెక్స్ నందుగల బిసి సంక్షేమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నా కుమార్తె, తెలుగుదేశం పార్టీ చిత్తూర్ పార్లమెంట్ మహిళ కార్యదర్శి అయినా శ్రీ దుర్గా మృతికి అపోలో వైద్యుల నిర్లక్ష్యమే కారణమని, అపోలో వైద్యులు ప్రజల ప్రాణాలతోచెలగాటమాడుతున్నారని తక్షణం ప్రభుత్వం వారికి ఇచ్చిన లీజును రద్దు పరచాలని ఆయన కన్నీటి పర్యంతమై అన్నారు.తన కుమార్తె గత సోమవారం చిత్తూరు నగరంలోని ఫారెస్ట్ సమీప రహదారిలో ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను కుటుంబ సభ్యులు ఆమెను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అన్నారు. ఆసుపత్రిలో అపోలో వైద్యులు తన కుమార్తెను పరీక్షించడం జరిగిందని పరీక్షించిన అనంతరం ఎలాంటి పెను ప్రమాదం లేదని కేవలం భుజానికి మాత్రమే స్వల్ప గాయమైందని తెలియజేసి ఫస్ట్ ఎయిడ్ ట్రీట్మెంట్ ను చేసి పంపడం జరిగింది అన్నారు.. వారి మాటలను నమ్మి నా కుమార్తెను ఇంటికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇంటికి తీసుకెళ్లిన కేవలం 18 గంటల వ్యవధిలోనే నా కుమార్తె తీవ్ర అస్వస్థతకు గురికావడంతో మళ్లీ ఆసుపత్రికి తీసుకు వెళ్లడం జరిగిందని అయితే ఆమె మృతి చెందిందని వైద్యులు చెప్పడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. శ్రీ దుర్గా తలకు బలమైన గాయం వల్లే చనిపోయిందని అపోలో వైద్యులు చెప్పారని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అన్ని టెస్టులు చేసి ఎలాంటి ప్రాణహాని లేదని చెప్పిన డాక్టర్లే చివరకు తలకు బలమైన గాయాలతో శ్రీ దుర్గ మృతి చెందడం జరిగిందని చెప్పడం పెట్టి చూస్తే అపోలో వైద్యులు ప్రజల ప్రాణాలతో ఏ విధంగా చెలగాటమాడుతున్నారో తెలిసిందన్నారు. తన బిడ్డ మృతికి ముమ్మాటికీ వారి నిర్లక్ష్యమే కారణమని తన బిడ్డకు జరిగిన అన్యాయంపై న్యాయ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.

గంగజాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని పత్తికొండలో వైభవంగా నిర్వహించనున్న శ్రీ పెద్ద పులి గంగమ్మ జాతరకు విచ్చేయాలని ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని పంచాయతీ వాసులు గురువారం ఆహ్వానించారు. ఏటా వైభవంగా జరగనున్న ఈ పండుగను ఈ నెల 29న అమ్మవారి శిరస్సు మెరవాణి 30 జాతర, మే 1వ తేదీన అమ్మవారి జలది నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను మర్యాద పూర్వకంగా సన్మానించి ఆహ్వాన పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల టీడీపీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, హరిబాబు, రంగప్ప, పార్థీష్, విశ్వనాథ్, పతి తదితరులున్నారు.

మిస్టర్ ఇండియా ఫ్రాన్స్ ఎమ్మెల్యే అభినందనలు

విశాలాంధ్ర-పలమనేరు: మిస్టర్ ఇండియా ఫ్రాన్స్ -2025 విజేతను పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి అభినందించారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను పారిస్ కు చెందిన మిస్టర్ ఇండియా ఫ్రాన్స్ -2025 విజేత ఎం.జ్ఞాకరణ్ శ్రీకరణ్ గురువారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 5వ తేదీన పారిస్ లో ఈ పోటీల్లో మిస్టర్ ఇండియా ఫ్రాన్స్‌గా బరిలో నిలిచి వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరచి విజేతగా రాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అతన్ని స్థానిక కార్యాలయంలో అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు.

అవిలాలలో సహజ వాయువు పైప్‌లైన్ భద్రతా ఉల్లంఘన

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి రూరల్ అవిలాల గ్రామంలోని టెలిఫోన్ కాలనీలో థింక్ గ్యాస్ (గతంలో ఏజి - పి ప్రథమ్ అని పిలిచేవారు) వేసిన సహజ వాయువు పైప్‌లైన్ ఇటీవల తృతీయ పక్షం నీటి పైప్ లైన్ కనెక్టివిటీ కోసం చేసిన తవ్వకం పనుల సమయంలో జెసిబి ఆపరేటర్ నిర్లక్ష్యం కారణంగా దెబ్బతింది. ఈ సంఘటన కంపెనీకి ముందస్తు సమాచారం లేకుండానే జరిగింది, దీనితో థింక్ గ్యాస్ ఇందుకు బాధ్యులైన వ్యక్తులపై అధికారికంగా ఫిర్యాదు చేసింది. ప్రస్తుత బిఎన్ఎస్ సెక్షన్లు 285, 336 ప్రకారం ఈ తరహా అనధికార నష్టం 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 25 కోట్ల వరకు జరిమానా విధించదగిన నేరం అని ఆ సంస్థ పిఆర్ఓ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 63ఎంఎం మీడియం డెన్సిటీ పాలిథిలిన్ భూగర్భ సహజ వాయువు పైప్‌లైన్ మౌలిక సదుపాయాలను తిరుపతి జిల్లాలోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) నెట్‌వర్క్‌కు, అధికారిక సంస్థ అయిన థింక్ గ్యాస్ వేసింది. దెబ్బతిన్న పైప్‌లైన్‌ను కంపెనీ వెంటనే పునరుద్ధరించింది. ఈ ప్రాంతంలో గ్యాస్ సరఫరాను వీలైనంత త్వరగా తిరిగి ప్రారంభించేలా చూసుకుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, తృతీయ పక్షం తవ్వకం పనిని ప్రారంభించాలని ప్రణాళిక చేసుకుంటే, వారు 'డయల్ బిఫోర్ యు డిగ్' కాంటాక్ట్ నంబర్ ద్వారా నగర మున్సిపల్ అధికారులకు, నగర గ్యాస్ పంపిణీ సంస్థకు తెలియజేయాలి. థింక్ గ్యాస్ కోసం టోల్-ఫ్రీ కాంటాక్ట్ నంబర్ 1800 2022 999 తెలియజేయాలని సూచించారు. గృహ వినియోగం కోసం పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్జీ), రవాణా వినియోగదారులకు కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్జీ) సరఫరా చేయడానికి కంపెనీ తిరుపతిలో పైప్‌లైన్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసింది. రూట్ మార్కర్లు, హెచ్చరిక సంకేతాలు, అత్యవసర సమాచార బోర్డు స్పష్టమైన దృశ్యమానత ఉన్నప్పటికీ, తవ్వకం పనిని పర్యవేక్షించే కాంట్రాక్టర్ తవ్వకం ప్రారంభించే ముందు థింక్ గ్యాస్‌కు తెలియజేయడంలో లేదా ఏదైనా సంఘటన తర్వాత నివేదికను అందించడంలో నిర్లక్ష్యం వహించాడు. జెసిబి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా జరిగిన తప్పిదనానికి ఆయన పైన చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

పంచాయతీ రాజ్ నుండి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవని ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థనుండి ప్రజలకు అనేక రకాల సేవలు అందుతున్నాయని దీనివలన పంచాయతీలో అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలు సైతం అభివృద్ధి చెందుతున్నారన్నారు. అంతేగాక ఇంకా మరెన్నో సేవలు ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ నుండి ప్రజలకు అందించాలని ఈ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలను వేడుకుంటున్నామన్నారు పంచాయతీరాజ్ కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుని వారికి అండగా నిలవాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రసాద్ స్వామి రాంబాబు హరి రమణ వేణు జనసేన నాయకులు చైతన్య రాయల్ పంచాయతీరాజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి దారుణం

విశాలాంధ్ర-తిరుపతి: జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణలు అన్నారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందినా వారికి నగరపాలక సంస్థ కార్యాలయం ముందు గురువారం కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు అమాయకులపై దాడులు చేయడం దారుణమని అన్నారు. వసుదైక కుటుంబంగా జీవిస్తున్న భారతీయులపై మతం పేరుతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. సుమారు 28 మందిని కాల్చి చంపడం ఎంతో బాధను కలిగించింది అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవదేవుడిని ప్రార్థిస్తూ వారికి నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎస్.కె.బాబు, నరసింహ ఆచారి, నరేంద్ర, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, మేనేజర్ హాసీమ్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కర్ణాటక హజ్ కమిటీ చైర్మన్‌ను కలిసిన టిడిపి నేతలు

విశాలాంధ్ర - పుంగనూరు: కర్ణాటక రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ జనాబ్ జిల్ఫికర్ అహ్మద్ ఖాన్ కర్ణాటక జబ్బార్ మరియు కర్ణాటక హజ్ కమిటీ మెంబర్ ముజాహిద్ ను ఆంధ్ర రాష్ట్ర రాయలసీమ మత పెద్దలు రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్ మరియు సామాజిక వేత్త తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష గురువారం రోజున మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది త్వరలో పవిత్ర హజ్ యాత్రకు ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లే 1630 మందికి కర్ణాటక నుండి వెళ్లే వాళ్లకు సదుపాయాలు సౌకర్యాలు కల్పించాలని కోరారు ఇతర ఏ ఇబ్బందులు లేకుండా హజ్ యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరికి ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తామని వారు మాకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుంగనూరు రాష్ట్ర మైనార్టీ నాయకులు సద్దాం హుస్సేన్ సర్కాజీ ఏజాజ్‌అహ్మద్ హాజీ అప్సర భాష, మరియు అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలి

నియోజకవర్గ ఇంచార్జి ఓటరు నమోదు అధికారి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి ఓటరు నమోదు అధికారి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించాలని, వాటి వివరాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతి రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని అన్నారు. బి.ఎల్. ఓ.లు ఇంటింటి సర్వే చేసి నివాసాలు మారిన వివరాలు సేకరించి ఫారం-8 అప్లై చేశామని, ఇంకా ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ప్రతినిధులను కోరారు. అందరూ కలసికట్టుగా పనిచేసి పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారు చేసేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహ ఆచారి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పుంగనూరు: మండల పరిధిలోని చదల గ్రామంలో వెలిసి ఉండు చౌడేశ్వరి దేవి అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు ఆలయ ట్రస్ట్ చైర్మన్ ఎన్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజున అంగరంగ వైభవంగా జరిగాయి ముందుగా ఆలయాన్ని ప్రధాన అర్చకులు ప్రత్యేక జల శుద్ధి చేసి వేద పారాణంతో గణపతి పూజ హోమాలతో వైదిక అర్చన ప్రారంభించడం జరిగింది రిత్వికులు ఆలయ ప్రాంగణంలో నవగ్రహ హోమం త్రిమూర్తుల హోమం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి శ్రీ సప్త మాతృల హోమా లు నిర్వహించడం జరిగింది ఫస్ట్ వ్యవస్థాపకులు వేణుగోపాల్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా హోమాల్లో పాల్గొని పూర్ణాహుతి మహా మంగళహారతి అందించారు పూజల అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శివకుమార్ రెడ్డి నారాయణరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం పని చేద్దాం

విశాలాంధ్ర-దక్కిలి: దక్కిలి మండ లం,లోని వెంబులూరు పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వజయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ శివశంకరరావు ఎస్సీ కాలనీలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడని ఏ ఒక్కరికో చెందిన వాడు కాదని దేశప్రజలందరికీ రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించిన మహా సుభావుడని కొనియాడారు, అంబే ద్కర్ అవయవాలు అలోచనలు అలోచనల కై అందరం పనిచేద్దామ ని,ఆ మహనీయుని విగ్రహం వద్ద భద్రత కొరకు ఎస్సై శివ శంకర్ రా వు సహకారంతో గ్రామ ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఏడికి నాయకులు మధు మచ్చల వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ వెంకట రమణయ్య, ఎల్ రాజా, జింగిటి, శ్రీనివాసులు జింగి టి,రత్నం, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి శిశు మందిరంలో గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-గూడూరు: గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్ లను అందచేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ షరీనా, రోటరీ క్లబ్ అధ్యక్షుడు బండి శ్రీధర్ రెడ్డి, పాఠశాల కార్యదర్శి డాక్టర్ బండి శ్యామ్ సుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను గురువుల దగ్గర నుంచి నేర్చుకోవాలని తద్వారా ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు సోమనాథ్, ఉపాధ్యక్షులు మురళి నాయుడు, సహకార దర్శి అశోక్ కుమార్, సమితి అధ్యక్షులు చిప్పల రమణయ్య, ఆడిటర్ రామ్మోహన్, వాకాటి రామ్మోహన్, లలిత, ప్రధానాచార్యులు రంగనాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గురవయ్య ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు. ముందుగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మహాత్మ గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు ఎంపిపి గురవయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు సమస్యలపై చర్చించారు . గ్రామాల్లో అభివృద్ధి పనుల పై చర్చించారు.గ్రామాల్లో మౌలిక వసతుల పై దృష్టి సారించాలి అని పేర్కొన్నారు. అదేవిధంగా వేసవి కాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు.అనంతరం పలు శాఖల అధికారులు మాట్లాడారు .ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు శ్రీనివాసులు రెడ్డి , ఇంద్రాణి, ఎంపీడీవోమధుసూదన్ రావు, పలు శాఖల అధికారులు, ఎంపీటీసీ లు , సర్పంచ్ లు , పంచాయతీ కార్యదర్శులు , పాల్గొన్నారు.

వందశాతం ఫలితాలు సాధించిన సోక్రటీస్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ఇటీవల వెలువడిన పది పరీక్షా ఫలితాల్లో మండలంలోని దేవలంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ గుణశేఖర్ యాదవ్ గురువారం తెలిపారు. ఈక్రమంలో సోని అనే విద్యార్థి 561 మార్కులు, చరణ్ తేజ్ అనే విద్యార్థి 550 మార్కులు సాధించారు.17 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఆరుగురు విద్యార్థులు 500 పై మార్కులు సాధించినట్లు వివరించారు. గతంలో కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషాని పరామర్శించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రెండవ పట్టణంలోని సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్ కాలేషాను సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ లు పరామర్శించారు. ఇటీవల ఆరోగ్యం సరిలేక చెన్నైలో కాలేషా చికిత్స పొందారు. కొన్నిరోజులుగా స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా ను పరామర్శించిన వారిలో సీపీఐ చిల్లకూరు కార్యదర్శి జీ. రమేష్, ఇస్కాఫ్ రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా ఉన్నారు.

పది ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

విశాలాంధ్ర-చంద్రగిరి: శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఎస్ఎస్‌సి ఫలితాల్లో ప్రభంజనం సృష్టిం - చారు. బుధవారం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో యం వెంకట నిఖిల్ 589రి ఎస్.సుదర్శన్ గుప్తా (588 ఏ-సంజన (586) ఎం.వెంకట అఖిల్ (585) డి.హర్షిత్ 583 మొదటి 5 స్థానాలలో నిలిచి మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించి తమకు సాటిలేర నిరూపించారు, ప్రిన్సిపాల్ జమీల్ బాషా మాట్లాడుతూ 22 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఎంఇఓ సురేష్ విద్యార్థులకు హార్దిక శు భాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీనే పురుషోత్తమ్, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-గూడూరు: ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలి వేంద్రం ఏర్పాటు చేశామని గూడూరు ఎంపిపి గురవయ్య, గూడూరు ఎంపిడిఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో చలివేంద్రం ను ఎంపిపి గురవయ్య, ఎంపిడిఓ మధుసూదన్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. దూర ప్రాంతాల నుండి మండల కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేశామన్నారు. వేసవి కాలం పూర్తయ్యే వరకు ఈ చలివేంద్రం నిర్వహిస్తామన్నారు. చలివేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు శ్రీనివాసులు రెడ్డి, ఇంద్రాణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సింగల్ విండో సంస్థ ద్వారా రైతులకు అవగాహన

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని సింగిల్ విండో ఆఫీస్ నందు రైతులకు, రెవెన్యూ అధికారులకు, అగ్రికల్చర్ ఆఫీసర్లకు, డిసిసిబి బ్యాంక్ సిబ్బందికి, అవగాహన సదస్సును సొసైటీ పర్సన్ ఇంచార్జ్ జి.ఆనందం నిర్వహించడం జరిగినది. పలమనేర్ నుండి వచ్చిన టువంటి సహకార శాఖ అధికారి ఇంతకుముందు రాతపూర్వకంగా ఉన్నటువంటి ఫైళ్లను కంప్యూటర్ రైస్ చేసి రైతులకు సంపూర్ణ సహకారం అందించే విధంగా ఫర్టిలైజర్స్, సీడ్స్,సంఘం ద్వారా స్వల్ప మరియు దీర్ఘకాలిక లోన్లు ప్రతి రైతు వినియోగించుకునే విధంగా తర్ఫీదు ఇవ్వడం జరిగినది. ఇటువంటి అవగాహన సదస్సులను జిల్లా అధికారుల నిర్దేశాల ద్వారా ప్రతినెల నిర్వహించడం జరుగుతుందని, తద్వారా రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆయన తెలియజేశారు.

వైభవంగా చవటగుంట మహాభారత ధ్వజారోహణం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని బుధవారం శ్రీకృష్ణ ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయం వద్ద ధ్వజా రోహణ కార్యక్రమంతో చవటగుం టలో ఉత్సవాలు ప్రారంభించారు. ముందుగా ఆలయం శుద్ధి చేసి, చలువ పందిళ్లు, విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబు చేశారు. అమ్మవారి,పంచ పాండవుల మూలవిరాట్ ఉత్సవ మూర్తులకు అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించి,పట్టు వస్త్రాలు, ఆభరణాలు పూలతో అలంకరించి పురోహితులు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ పూజలు చేపట్టారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్వజారోహణంతో మహాభారత యజ్ఞం ప్రారంభించారు. కార్యక్రమం కు ఉభయ దాతలుగా మాజీ బిపిఎం పేట సహదేవరెడ్డి వారసులు సౌజన్య జయప్రసాద్ రెడ్డి, రాజేశ్వరి పద్మనాభరెడ్డి, శ్రీదేవి ఢిల్లీ ప్రసాద్ రెడ్డిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి, ముఖ్యకార్య నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

బొజ్జనెత్తం ఎస్.టీ కాలనీకి మౌళిక వసతులు కల్పించండి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ కమిషనర్ ఎం. మంజునాథ్ గౌడ్ 27వ వార్డుకు చెందిన బొజ్జ నత్తం ఎస్.టీ కాలని వారు వినతిపత్రం ఇవ్వడమైనది. దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై. నందయ్య మాట్లాడుతూ, ప్రభుత్వాలు మారిన యానాదుల సమస్యలు పరిష్కారం కాలేదని, గత 20 సంవత్సరాలుగా బొజ్జ నత్తం ఎస్.టీ కాలానికి సిమెంటు రోడ్లు లేక వీధులు గుంతలు గుంతలుగా ఏర్పడి రాత్రుల ఎందు వృద్ధులు, వికలాంగులు,గర్భవతులు చాలా ఇబ్బంది పడుతున్నారని, కొద్ది పాటి వర్షం వస్తే బురద బురదగా అవుతున్నది.తరువాత గ్రామంలో దోమలకు పాగింగ్ చేయాలని, త్రాగునీటి బోరు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పుత్తూరు కమిషనర్ స్పందించి, బొజ్జ నత్తం ఎస్.టీ కాలానికి మౌళిక వసతులు కల్పిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం.గంగాధరం, సుబ్బమ్మ, చెంచురామయ్య తదితరులు పాల్గొన్నారు

కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్య

విశాలాంధ్ర - చంద్రగిరి: కాశ్మీర్ లోయ ప్రకృతి అందాలకు నిలయం, మంగళవారం ఉగ్రవాదుల ఉన్మాద చర్యతో హృదయ విదారకంగా రక్తపు మడుగులో అభాగ్యుల మరణాలతో ఆప్తుల అరణ్య రోదనలతో యావత్ భారతావని హృదయాలను కలిచి వేసిందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పల్లి నేని సుబ్రహ్మణ్యం నాయుడు ఓ ప్రకటనలో ఖండించారు. కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో మంగళవారం అభం శుభం ఎరుగని అమాయక పర్యాటకులపై హఠాత్తుగా ఉగ్రవాదులు దాడికి పాల్పడి విచక్షణారహితంగా కాల్పులు జరిపి పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం 24 గంటలలో తగిన గుణపాఠం నేర్పబోతుందన్నారు. సైనిక దుస్తులలో వచ్చిన ముష్కరులు మతం అడిగి మరీ మారణకాండకు దిగడం,భార్య కళ్ళ ముందే భర్తను కాల్చి చంపడం, హనీమూన్ వచ్చిన జంటలో భర్తను చంపడం, కుమార్తె చూస్తుండగా తండ్రిని చంపడం పిరికిపందల చర్య అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిలో ఇద్దరు తెలుగువాసులు మృతి చెందడం, అందులో కావలికి చెందిన మధుసూదన్ బెంగళూరులో స్థిరపడ్డారని, మధుసూదన్ కుటుంబం కుటుంబ సభ్యులతో కలిసి కాశ్మీర్ పర్యటనకు వెళ్లారని అలాగే విశాఖకు చెందిన చంద్రమౌళి చంపవద్దని వేడుకుంటూ ప్రాణ రక్షణ కోసం పారిపోతున్నా వెంటాడి కాల్చి చంపడం హృదయవిదారకమని పల్లినేని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ లో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను వదిలే ప్రసక్తే లేదని ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేసే దిశగా కఠినమైన నిర్ణయం తీసుకొని ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా శిక్షిస్తుందని యావత్ భారతావని ఎదురుచూస్తుందన్నారు. కాశ్మీర్ లో ఉగ్రవాదుల చేతిలో అకాల మరణం చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన భగవంతుని ప్రార్థించారు.

పంచాయతీలలో సంస్థాగత ఎన్నికలు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలానికి సంబంధం చిన పంచాయతీలకు గాను పంచా యతీ అధ్యక్షులు కార్యదర్శుల ఎన్నికలను మం డల తెలుగుదేశం అధ్యక్షులు కిషోర్ గౌడ్, మండల కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి ఎన్నుకో వడం జరిగినది. ఈ సందర్భంగా బేలు పల్లి పంచాయతీకి గాను పంచాయతీ అధ్యక్షుడిగా పలనివేల్ కార్యదర్శిగా నారాయణరెడ్డి లను, అదేవిధంగా కమ్మనపల్లి పంచాయతీకి గాను అధ్యక్షుడిగా దామోదర్ కార్యదర్శిగా రేణుకా ప్రసాద్ లను, నెల్లిపట్ల పంచాయతీకి పంచాయతీ అధ్యక్షుడుగా జి చెన్నకేశవులు ప్రధాన కార్యదర్శిగా వి.మునస్వామిని, ధర్మపురి పంచాయతీకి గాను పంచాయతీ అధ్యక్షుడుగా వెంకటేష్ ప్రధాన కార్యదర్శిగా నాగరాజులను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం అధ్యక్షులు కిషోర్ గౌడ్ మాట్లాడుతూ మండల తెలుగుదేశం రాజకీయాలలో పంచాయితీలు కీలకపాత్ర వహించాలని, అదేవిధంగా మండల స్థాయిలో అందరూ కలిసికట్టుగా పార్టీని బలపతం చేకూర్చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భువన చంద్ర గౌడ్,సెల్ పాయింట్ రాజేష్, అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ బండి రామకృష్ణారెడ్డి కన్నుమూత

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త పద్మశ్రీ పురస్కార గ్రహీత ఆచార్య బండి రామకృష్ణారెడ్డి (84) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నారు. బుధవారం రాత్రి హైదరాబాదు డిఆర్డిఏ సమీపంలోని అపోలో ఆసుపత్రిలో కన్నుమూసినట్టు ఆయన బంధువులు యోగి వేమన విశ్వవిద్యాలయ తెలుగు ఆచార్యులు డా. ఎన్.ఈశ్వర రెడ్డి తెలిపారు.వెదురుకుప్పం మండలంలోని రెంటాలచేను గ్రామంలో జన్మించిన రామకృష్ణారెడ్డి తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. హిందీ, పూణెలోని డెక్కన్ కాలేజీలో ఎం.ఏ భాషాశాస్త్రం చదివారు.ఆ తర్వాత కొన్ని సంవత్సరాలు అన్నామలై విశ్వవిద్యాలయం మరియు సీఐఐఎల్ మైసూర్‌లో పనిచేశారు. ఆ తర్వాత కామన్వెల్త్ ఫెలోషిప్ పై యూకే వెళ్లి ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో ఆండర్సన్ కేస్ గ్రామర్‌పై పీహెచ్‌డీ పట్టా సాధించారు. 1977లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని భాషాశాస్త్ర విభాగంలో లెక్చరర్‌గా చేరి, తర్వాత ప్రొఫెసర్ అయ్యారు. 1990లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా చేరి అక్కడే భాషాభివృద్ధి పీఠానికి పీఠాధిపతిగా విధులు నిర్వర్తించారు. అనంతరం అదే విశ్వవిద్యాలయానికి రిజిస్ట్రార్ గా పనిచేశారు.ఆ తర్వాత కుప్పంలోని ద్రావిడ విశ్వవిద్యాలయానికి వ్యవస్థాపక రిజిస్ట్రార్‌గా అమూల్య సేవలందించారు.ప్రొఫెసర్ రెడ్డి అనేక గిరిజన భాషలపై పనిచేసి, భారత ప్రభుత్వం నుండి ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. ఆయన ఇంది-ఆవే భాషకు లిపి తయారు చేశారు. ఆయన తన వృత్తి జీవితంలో ద్రావిడ భాషా వేత్తల సంఘం (డీఎల్ఏ)తో చురుకుగా సంబంధం కలిగి అనేక పరిశోధన పత్రాలను ప్రచురించారు. విద్యార్థులకు స్నేహపూర్వకంగా ఉంటూ,పేద విద్యార్థులకు ఆర్థికంగా సహాయం చేశారు.

ఫ్యూర్ గ్లో మార్కెట్ లోకి విడుదల

విశాలాంధ్ర - తిరుపతి : ఇమామి లిమిటెడ్ , ఇమామి గ్రూప్ ఆధ్వర్యంలో మగువల చర్మ రక్షణ కోసం తయారు చేసిన ఇమామీ ఫ్యూర్ గ్లో ను ప్రముఖ నటి రాశి ఖన్నా మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థ వైస్ చైర్మన్ మోహన్ గోయాంకా మాట్లాడుతూ సరిక్రొత్త మాయిశ్చరైజింగ్ బేస్ ఫార్ములా - ఏ విధమైన తెల్ల మచ్చలు ఉండవు, ఫాస్ట్ అబ్జార్షన్ ఎక్కువ సమయం నిలిచి ఉండే హైడ్రేషన్, జపానీ సకురా పూలు, నియాసినమైడ్, సుగుణాలతో నిండినది. ఎండ నుండి రక్షణ, ఎక్కువ సమయం వరకు సమర్థవంతమైనది. మెరుపు కోసం పింక్, ఆకర్షణీయమైన రూపం కోసం గోల్డ్ అందుబాటులో ఉన్నాయన్నారు. "ఇమామి సంవత్సరాలుగా తమ ఆధునిక, అత్యంత ప్రభావవంతమైన ప్రొడక్ట్స్ తో పర్సనల్ కేర్ కేటగిరీలో క్రొత్త క్రొత్త ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. కష్టమర్ల సమస్యలను విశదంగా పరిశీలించి వాటిని చక్కగా అర్థం చేసుకున్నాము, 6- విధాల బ్రైటెనింగ్ యాక్షన్, డీప్ పెనెట్రేషన్ టెక్నాలజీ, ప్రకృతి పరమైన మూల పదార్థాలతో తయారైన ఈ ఉత్పత్తి సమర్థవంతంగా, ఎక్కువ సమయం వరకు మెరుపు నిలకడగా ఉంచుతుంది. ఇమామి ఫ్యూర్ గ్లో 8 గ్రాములు,15 గ్రాములు, 25 గ్రాములు, 50 గ్రాముల ప్యాక్ సైజులలో క్రమంగా సంబంధిత ధర ?10, 25, 65, 125 లలో లభ్యమవుతున్నాయి. వీటిని మహిళలు అధికంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పన్నులు వసూళ్ళల్లో జిల్లాకు మూడో స్థానం

ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లాలోని 774 గ్రామ పంచాయతీలలో 2024-25 ఆర్థిక సంవత్సరముకు గాను ఇంటి పన్నులు, పన్నేతరములు వసూళ్ళకు సంబంధించి మొత్తము డిమాండు రూ.53.01 కోట్లుకు ఉండగా, అందులో రూ.44.21 కోట్లు అనగా 83% వసూళ్ళు కాబడి రాష్ట్రములోనే 3వ స్థానములో అత్యధిక వసూళ్ళు సాధించినందునకు తిరుపతి జిల్లా గ్రామ పంచాయతీ అధికారిని సుశీల దేవిని రాష్ట్ర ప్రభుత్వం అభినందించినది. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవము ఏప్రిల్ 24న పురస్కరించుకోని మంగళగిరిలో జరిగిన కార్యక్రమములో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చేతుల మీదగా తిరుపతి జిల్లా గ్రామపంచాయతీ అధికారిని సుశీల దేవి అవార్డు అందుకున్నారు.

టీటీడీకి ఎలక్ట్రిక్ స్కూటర్ విరాళం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: మహారాష్ట్రకు చెందిన బిగాస్ ఆటో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం రూ.1.40 లక్షలు విలువైన బిగాస్ సి12 మాక్స్ 3.0 ఎలక్ట్రిక్ స్కూటర్‌ను టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట డిప్యూటీ ఈవో లోకనాథంకు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ దుర్గేష్ గుప్తా స్కూటర్ తాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల డీఐ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఎస్పీ మణికంఠ చందోల్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గుడిపాల: చిత్తూరు జిల్లా గుడిపాల మండలం లోని నరహరిపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని సిబ్బంది విధి నిర్వహణ, నమోదైన కేసులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. అలాగే, స్థానిక శాంతి భద్రతల పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎస్పీ మణికంఠ చందోల్ మాట్లాడుతూ, ఇటీవల అధికార పార్టీ కార్యకర్తలపై జరిగిన హత్యలపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించిందని, వాటి వెనక ఉన్న కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ప్రస్తుతం మండలంలో శాంతి భద్రతలు సంతృప్తికరంగా ఉన్నాయని, ప్రజలు నిశ్చింతగా ఉండవచ్చని చెప్పారు. ఈ తనిఖీకి సంబంధించిన మరిన్ని వివరాలను పోలీస్ విభాగం అధికారిగా ఎస్.ఐ రామ్మోహన్ వెల్లడించారు.

వాహనాలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట లోని జాతీయ రహదారి వద్ద పహల్వామ ఉగ్రవాదుల దాడులను దృష్టిలో ఉంచుకొని వాహనాలను ఆకస్మిక తనిఖీలు చేసిన డిఎస్పి చెంచు బాబు, నాయుడుపేట అర్బన్ సీఐ బాబి పోలీస్ సిబ్బంది పహల్వమ ఉగ్రవాద దాడులను దృష్టిలో ఉంచుకొని వాహనాలను తనిఖీ చేయడం జరుగుతుందని అనుమానాస్పదంగా వాహనాలు గాని వ్యక్తులు గాని ఉన్న తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ చెంచుబాబు తెలియజేశారు.

ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం నారాయణ వనం మండలం కొండల చెరువు గ్రామపంచాయతీలో గురువారం ఉదయం కార్యక్రమంలో కొండల చెరువు సచివాలయంలోని స్థానిక ప్రజలచే ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం జరిగిందని పంచాయతీ కార్యదర్శి మునివాసులు అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో మండల ఇఓపిఆర్ డి వేణయ్య ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం మీద పంచాయతీ రాజ్ దినోత్సవం 2010లో ఏప్రిల్ 24 వ తారీఖున జరుపుకోవడానికి అవకాశం కల్పించిన అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మొట్టమొదటిసారిగా 73వ రాజ్యాంగం సవరణ ద్వారా మూడు స్థాయిలో స్థానిక సంస్థలుగా విభజించడానికి కృషి చేశారని అన్నారు గ్రామపంచాయతీ గ్రామస్థాయి మండల పరిషత్ బ్లాక్ సాయి జిల్లా పరిషత్ జిల్లా స్థాయి దానికి సంస్థలుగా రూపుదిద్దుతుందని అన్నారు ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలకే జరుపుకోవడం ఆనందంగా ఉందని 2010 సంవత్సరంలో అమ్ములు జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పలని రెడ్డి సచివాలయం అధికారులు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

షార్‌లో డా. అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం షార్‌లో గురువారం భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకల పురస్క రించుకొని ప్రత్యేక అతిథి ఉపన్యాసం స్థానిక ఎం.ఆర్ కురూప్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. పి. సుధాకర్ నాయక్, ఐఆర్ఎస్ జాయింట్ కమిషనర్ ఇన్కమ్ టాక్స్ ముంబైని ఆహ్వానించారు. డా. సుధాకర్ నాయక్ తన ఉపన్యాసం డాక్టర్ అంబేద్కర్ విజన్ ఇంటర్సెట్టి సైన్స్ సోషల్ " జస్టిస్ అండ్ ఇండియన్స్ ప్రోగ్రెస్ స్టాఫ్ ఇస్రో అనే విషయం పై ప్రసంగిచారు. ఈ కార్యక్రమంలో ఏ. రాజరాజన్, డైరక్టర్ షార్ అధ్యక్షతవహించగా ఎం.శ్రీనివాసులు రెడ్డి, కంట్రోలర్ షార్ డిడి, ఎస్ ఎం పి సి, డిడి, విఐఎల్ఎఫ్, డిడి, ఎల్ ఎస్ ఎస్ ఎఫ్, డిడి, ఆర్వో, డిడి, ఎస్సార్ డిడి, ఎంఏఎస్, షార్ సీనియర్ మేనేజ్మమెంట్ ప్రతినిధులు, ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం ఎస్సిడబ్ల్యూఏ ప్రతినిధులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు. వేడుకలను పురస్కరిస్తు నిర్వహించిన వివిధ పోటీలలో గెలిచిన వారికి బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక కార్యక్రమాల నిర్వహన కమిటీ చైర్మన్ డా. ఎస్. శంకరన్, డీడీ, విఐఎల్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

నేడు గురుకుల ప్రవేశ పరీక్షలు

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా లో శుక్రవారం జరగనున్న ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజ్ లో ప్రవేశ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయం లోని డి ఆర్ ఓ ఛాంబర్ నందు ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజ్ లో ప్రవేశ పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై విద్యా శాఖ అధికారులతో డి ఆర్ ఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ ఏప్రిల్ 25 న ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజ్ లో ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలో పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. ఉ. 10 గం. ల నుండి మ. 12 గం. ల వరకు గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలు, మ. 2.30 గం.ల నుండి సా. 5 గం.ల వరకు జూనియర్ కాలేజీ ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలకు సంబంధించి జిల్లా కేంద్రంలో విజయం డిగ్రీ కళాశాల, నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కేశవరెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, క్యాంఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో పరీక్షలు నిర్వహించనున్నామని, ఈ పరీక్షలకు 756 మంది విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్షలకు సంబంధించి జిల్లా కేంద్రంలో విజయం డిగ్రీ కళాశాల, నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కేశవరెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, క్యాంఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, గ్రీమ్స్ పేట్ మునిసిపల్ హై స్కూల్ లలో పరీక్షలు జరుగుతాయని, ఈ పరీక్షలకు 1082 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. పరీక్షలునిర్వహించడానికి అవసరమైన చీఫ్ సూపరింటెండెంట్ లు, రూట్ ఆఫీసర్ లు, అసిస్టెంట్ సూపరింటెండెంట్లు, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ లను నియమించడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు, ప్రథమ చికిత్స ఏర్పాట్లు, పోలీస్ బందోబస్త్, తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ షాప్ లు మూసి వేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి డి ఈ ఓ వరలక్ష్మి, జిల్లా కాలేజీ ఆర్డినేటర్ భార్గవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వక్స్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా ర్యాలీ

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేటలో వక్ఫ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన ముస్లింలు ముస్లిం పెద్దలు, షాదీ మందిర్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ తిరుపతి జిల్లా నాయుడుపేట లో వక్ఫ బోర్డ్ బిల్లుకు నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించిన ముస్లింలు, ముస్లిం పెద్దలు వక్ఫ బోర్డ్ అనేది మా పెద్దవారి నుంచి ఉందని దీనికి రాజకీయ రంగు పులవద్దని వెంటనే పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వక్ఫ బోర్డు బిల్లును రద్దు చేయాలని రద్దు చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వం మీద న్యాయపోరాటం చేస్తామని తెలియజేశారు.

ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-వి.కోట: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురు వారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాల యంలో సర్పంచ్ లక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి శివశంకర్‌ల ఆధ్వర్యంలో పంచా యతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీల్లో కల్పించిన మౌళిక వసతులుపై అలాగే చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు వైకాపా రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజు, వార్డు సభ్యులు కుమార్ రాజు, వేణు, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

బుసపాలెం పాఠశాలను కుదించవద్దు

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి మండలం లోని బుస పాలెం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల గతంలో 8వ తరగతి వరకు ఉండేదని దాన్ని కుదించి గత ప్రభుత్వం 5వ తరగతి వరకు కుదించిందని కూటమి ప్రభుత్వం దానిని వరకు కుదించే ప్రయత్నం చేస్తున్నదని అధికారులు అలాంటి ప్రయత్నాలు మానుకొని యధావిధిగా పాఠశాలను జరిపించాలని గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలని ఆందోళన చేశారు అధికారుల తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడ్డారు వల్లివేడు పాఠశాలకు వెళ్లాలంటే ఇది చదువు మాకు అవసరం లేదని తెలిపారు స్థానిక శాసనసభ్యులు పురుగుల రామకృష్ణ దృష్టి సారించి యధావిధిగా తరగతులు కొనసాగించాలని అభ్యర్థించారు. గతంలో వల్లి గాడు పాఠశాల సమీపంలో చెరువు ఉండడంతో చాలామంది చనిపోయారని ప్రస్తుతం 35 మంది చిన్న పిల్లలు ఈ పాఠశాలలో చదువుతున్నారని వచ్చే సంవత్సరం ఈ సంఖ్య 50 దాటవచ్చునని ఈ చిన్న పిల్లలను చెరువు పక్కనే ఉన్న స్కూలుకు పంపించి వారి ప్రాణాలను కోల్పోవడం రామకృష్ణంలేదని కావున ప్రభుత్వం ఈ విషయాన్ని వెంటనే విరమించుకోవాలని పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు ఈ పాఠశాల సమస్యను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువెళతామని గ్రామస్తులు తెలిపారు.

కిశోర వికాసం వర్క్ షాప్ నిర్వహణ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ పరిధిలో కిశోర వికాసం వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ పిడి వసంత భాయ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్రస్థాయి జాయింట్ డైరెక్టర్ ఎం.శిరీష మాట్లాడుతూ కిషోర్ బాలికల సమగ్ర అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ నాగ శైలజ మాట్లాడుతూ కిషోర్ బాలికలకు క్యాలెండర్ రూపొందించి గ్రామస్థాయి వరకు అందరికీ తెలియజేసేలా పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఎస్ వసంత భాయి మాట్లాడుతూ ఈ కిశోర వికాసం స్పెషల్ క్యాంపెయిన్ ఏప్రిల్ 25 నుంచి జూన్ 10వ తారీఖు వరకు పటిష్టంగా నిర్వహించాలని తెలిపారు.

పర్యవేక్షణ లోపం వల్లనే పదవ తరగతి ఉత్తీర్ణత శాతం తగ్గింది

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి :బైరెడ్డిపల్లి మండలం లో 10 జడ్పీ హైస్కూళ్లల్లో ఉత్తీర్ణతా శాతం తగ్గింది. గత సంవత్సరం 70% వరకున్న ఉత్తీర్ణత శాతం ఈసారి అర్ధానికి అర్థం తగ్గినట్టు తెలుస్తున్నది. దీనికి ప్రధాన కారణం పర్యవేక్షణ లోపం వల్లనే అని తెలుస్తున్నది. పర్యవేక్షించాల్సిన మండల స్థాయి అధికారులు పని భారం ఎక్కువ అవ్వడం వలన ఈ పరిణామాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని విద్యా శాఖకు చెందిన ఉద్యోగులుకొంతమంది తెలియజేస్తున్నారు . కమ్మనపల్లి గురుకుల పాఠశాల కమ్మనపల్లి మోడల్ స్కూల్ కమ్మనపల్లి కేజీబీవీ స్కూల్ బైరెడ్డిపల్లి అగస్తి పబ్లిక్ స్కూల్ లను పక్కనపెడితే మిగిలిన 10 %హైసా% స్కూళ్లల్లో 57 శాతం లోపలే ఉత్తీర్ణులైనట్టు తెలుస్తున్నది. ఈ మండలంలో ప్రైవేటు స్కూళ్ల ప్రభావం అసలు లేదు అయినా కూడా ఉత్తీర్ణత శాతం తగ్గడం బాధాకరమని ఫెయిల్ అయిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారు లు పర్యవేక్షణను పెంచి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగేటట్లు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలియజేస్తున్నారు.

పదిలో సత్తా చాటిన శ్రీవివేకానంద

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పది పరీక్షల్లో పచ్చికాపల్లం లోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈక్రమంలో టిఆర్ పురం కు చెందిన పరమేశ్వర రెడ్డి కుమార్తె 574 మార్కులు సాధించింది.అదేవిధంగా మర్రిమాకుల కండ్రిగకు చెందిన లోకేష్ రెడ్డి కుమారుడు యుగుందర్ 557 మార్కులు సాధించారు. ఈక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ శైలజ అభినందించారు.పాఠశాల లో విద్యార్థులు సాధించిన ఫలితాల పై సహచర విద్యార్థులు,తల్లిదండ్రులుహర్షం వ్యక్తం చేశారు.

'పది'లో సిద్ధార్థ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సిద్దార్థ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షల్లో వి.సంజన రెడ్డి 566, ఎల్. కేశవన్ 520, ఎస్.కే. ముస్కాన్ తాజ్ 498, ఎస్.కే. మున్నా 410 వంతున మార్కులు సాధించారు. ఈ విద్యార్థులను సిద్దార్థ ఇంగ్లీషు మీడియం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

పీవీఆర్ గ్రూపుచే రూ.9.47లక్షలు ఆస్తి పన్ను చెల్లింపు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని పీవీఆర్ గ్రూపు వారిచే గురువారం 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.9,47, 309లు ఆస్తి పన్ను చెల్లించారు. ఈ చెక్కును శ్రీకాళహస్తి పురపాలక శాఖ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పీవీఆర్ గ్రూపు డైరెక్టర్లు జనార్దన్ రావు జె. పవార్, మధు పి. పవార్, మహేశ్వర రావు పాల్గొన్నారు.

అక్రమకేసుల్లో కోర్టుకు టీడీపీ నాయకులు హాజరు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ నాడు చేపట్టిన యువగళం పాదయాత్ర శ్రీకాళహస్తిలో జరిగిన సందర్భంగా నాటి వైసీపీపాలకులు పెట్టిన అక్రమ కేసులో భాగంగా గురువారం పలువురు టీడీపీ నాయకులు కోర్టుకు హాజరయ్యారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ప్రోద్భలంతో నాటి ప్రభుత్వం తమపై అక్రమ కేసులు పెట్టిందన్నారు. కోర్టులపై గౌరవంతో అక్రమ కేసులు అయినా హాజరవుతున్నామన్నారు. ప్రస్తుతం మాజీ సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా తమ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని చెప్పడం హాస్యాస్పదమన్నారు. కోర్టుకు హాజరైన వారిలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దశరధాచారి, క్లస్టర్ ఇన్‌ఛార్జి కంఠా రమేష్, బీసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజాయాదవ్, పట్టణ యువత అధ్యక్షుడు అద్దంకి కిట్టు ఉన్నారు.

పదవ తరగతి ఫలితాలలో ఎఫ్ ఎల్ ఎన్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - కార్వేటినగరం : పదవ తరగతి ఫలితాలలో ఎస్ ఎల్ ఎన్ విద్యార్థుల ప్రభంజనం స్థానిక లక్ష్మీ నరసింహా హై స్కూల్ విద్యార్థులు మండల స్థాయిలో మొదటి ఐదు స్థానాలు కైవసం చేసుకున్నారు. మండల ఫస్ట్ ర్యాంక్ విశ్వ బస్సు రాయల్ 580 మార్కులు, మోతీష్ సాయి 573 మార్కులు, నాగేశ్వరి 563, సూర్య ప్రకాష్ 55 5, మోహిత్ రెడ్డి 552, మండల మొదటి ఐదు స్థానాలు మరియు 500 మార్కుల పైన 11 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దిలీప్ కుమార్, ధనంజయ రెడ్డి, వెంకటేష్, పురుషోత్తం, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ రాజు, ఏ ఓ ఆర్ నరేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

డి వడ్డీపల్లి పంచాయతీ కొత్తచెరువు గ్రామంలో భూముల రీ సర్వే

విశాలాంధ్ర-దక్కిలి :దక్కిలి మండ లంలోని డి.వడ్డి పల్లి పంచాయతీ లోని కొత్త చెరువు గ్రామంలోజరుగు తున్న భూములు రీ సర్వే పై గురు వారం దక్కిలి మండల తాహిసిల్దార్ శ్రీనివాసులుక్షేత్ర పరిశీలనచేసిరికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో భూముల రిసర్వే పై వారి అభిప్రాయా లను అడిగి తెలుసు కున్నారు. రైతులు తమ దగ్గర ఉన్నటువంటి పట్టా పాస్ పుస్తకాలు, భూమి ముఖచిత్రాలు సర్వే అధికారులకు చూపించి వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు జగదీష్, పూజిత, వీఆర్వో రామ్మో హన్ తదితరులు ఉన్నారు.

వెంకటగిరిలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన నారాయణ విద్యార్థులు

విశాలాంధ్ర-వెంకటగిరి : వెంకటగిరిలోని నారాయణ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ సత్తా చాటారు ధనుష్ శ్రీ 600 మార్కులకు గాను 594 మార్కులు, లహరి కృష్ణ 591 మార్కులు పాఠశాలలో ప్రథమ ద్వితీయ స్థానంలో, మిగిలిన అందరూ విద్యార్థులు మంచి మార్కులు సాధించారని పాఠశాలకు మంచి గుర్తింపును తీసుకువచ్చారని ప్రిన్సిపాల్ మహేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధించిన విద్యార్థులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులందరూ ఉన్నతమైన కోర్సు లు తీసుకొని మంచి భవిష్యత్తులో ఉండాలని ఆకాంక్షించారు మంచి మార్కులు సాధించిన విద్యార్థులు రంగాన్ని ఏజీఎం రియాజ్ ఏవో మల్లికార్జున అభినందించారు ఉత్తమ నాణ్యమైన విద్యను తమ పాఠశాల అందించిందని కావున మెరుగైన ఫలితాలను పాఠశాలలోని విద్యార్థులందరూ సాధించారని తెలిపారు.

పూతలపట్టు నియోజకవర్గం ప్రజలకు ముఖ్య సమాచారం

విశాలాంధ్ర -పూతల పట్టు :రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న గ్రీవెన్స్ డే కార్యక్రమం ప్రతి శుక్రవారం చిత్తూరులోని పూతలపట్టు శాసనసభ్యులు వారి కార్యాలయంలో జరుగును. ఈనెల 25న శుక్రవారం. సమయం ఉదయం 11:30 గంటలకు. స్థలం:- పూతల పట్టు శాసనసభ్యుల కార్యాలయం కొంగారెడ్డిపల్లి ,లక్ష్మీ నగర్ కాలనీ (ఎస్పీ బంగ్లా సమీపములో) చిత్తూరు. ఈ గ్రీవెన్స్ డే లో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ పాల్గొంటారు. ఈ అవకాశం ద్వారా పూతలపట్టు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలు విన్నపాలు మరియు అభ్యర్థనలను నేరుగా శాసనసభ్యులు గారు దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలను పొందవచ్చు. సమస్యలను స్పష్టంగా వ్యక్తపరచుకునే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని పూతలపట్టు నియోజకవర్గ ప్రజలందరూ కూ సద్వి నియోగం చేసుకోవాలనికోరుతున్నాము.

శాస్త్రోక్తంగా గురుదక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురు దక్షిణామూర్తికి గురువారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురుదక్షిణామూర్తికి పలు రకాల అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి : ఎంపిడిఓ. పురుషోత్తం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ పురుషోత్తం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదురు కుప్పం మండలంలోని పచ్చికాపల్లం, వెదురుకుప్పం, దేవలంపేట ఇండియన్ బ్యాంక్ శాఖలకు సంబంధించి మొత్తం 28 యూనిట్లు రుణాలు మంజూరు చేయుటకు అవకాశం ఇవ్వటం జరిగిందన్నారు. రుణాలకు దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారమ్,ఆధార్,రేషన్ కార్డ్, కులం, ఆదాయం సర్టిఫికెట్లు,బ్యాంక్ పాస్‌బుక్, విద్యార్హత ధృవీకరణ పత్రం జిరాక్స్‌ల తో పాటు పాస్‌పోర్ట్ సైజు ఫోటో కలిపి మొత్తం 3 సెట్లు జిరాక్స్‌లను ఆయా సచివాలయం లోని సంక్షేమం విద్యా సహాయకుల దగ్గర ఇవ్వాలని తెలియజేసారు.లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్పొరేట్ చదువులకు దీటుగా మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే- ఎం ఈ ఓ వేంకటేశ్వర్లు

విశాలాంధ్ర-దక్కిలి: మండలం లోని దగ్గవోలు జిల్లా పరిషత్ పాఠశాల లో మొదటి స్థానం కైవసం చేసుకున్న బాలికను సన్మానించిన మండల విద్యా శాఖాధికారి వేంకటేశ్వర్లు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్ చదువులకు దీటుగా మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశా లలోనే అని,క్యాలిపై ఉపాధ్యాయుల భోధనలో పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధి రోహించాలని, విద్యార్థులను ప్రోత్సాహించారు.విద్యార్థులకు బహుమతులు అందజెసారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ 2, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, ఏ ఓ, విద్యార్థులు, పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి ...టీడీపీ నేతలు సంతాపం

దొరవారి సత్రం- విశాలాంధ్ర : దొరవారి సత్రం మండల పరిధిలోని పూల తోట మాజీ సర్పంచ్ కొణతం బాలయ్య (75) గురువారం మృతి చెందాడు. కొణతం బాలయ్య పూల తోట పంచాయతీలో 2008లో, 2022లో రెండు సార్లు సర్పంచ్ గా పనిచేసి పంచాయితీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. ప్రారంభం నుండి తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ ఎన్నో పనులను చేసి గ్రామాలను అభివృద్ధి చేయడంలో అతనికి సాటి మరొకరు లేరని పలు టిడిపి నేతలు కొనియాడారు. కొణతం బాలయ్య మృతిపై పలువురు సీనియర్ నేతలు సంతాపం తెలిపారు.

సహకార సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-రొంపిచెర్ల: సహకార సంఘం అందించే సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐపీసీ ఎన్.వి హరికృష్ణ, సహకార మాజీ సీఈఓ ఎర్రం రెడ్డిలు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రొంపిచెర్ల సహకార సంఘం లో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం అందించే సేవలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో భూములు కలిగిన రైతులకు వివిధ రకాల రుణాలు అందించడం జరుగుతోందని అన్నారు. సీ ఎస్ సీ ద్వారా అందిస్తున్న సేవల గురించి వివరించారు. సహకార సంఘం ద్వారా ప్రజలకు అతి తక్కువ వడ్డీరేట్లతో బంగారు రుణాలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే రొంపిచెర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి సుధారాణి మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా వ్యవసాయ శాఖ అందిస్తున్న ఇన్ పుట్ సబ్సిడీలను, విత్తనాలను, ఎరువులు రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చీఫ్ మేనేజర్ లక్ష్మీ ప్రసాద్ నాయుడు, సూపర్వైజర్ రెడ్డి శ్రావణ్, రిటైర్డ్ సీఈఓ ఎర్రం రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది, సహకార సంఘం సిబ్బంది సొసైటీ సభ్యులు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

విశాలాంధ్ర-రొంపిచెర్ల: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయమని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి అన్నారు. రొంపిచెర్ల, బొమ్మయ్య గారి పల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామసభలు నిర్వహించారు. గ్రామపంచాయతీల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా త్రాగునీటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే ఉన్న పలు సమస్యలపై చర్చించి, వాటిని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రొంపిచెర్ల పంచాయతీ ఈవో సత్యం రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు దశరథ శేఖర్ రెడ్డి, హరిబాబు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకులపై ఉగ్ర చర్య హేయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జమ్ము కాశ్మీర్‌లోని పహల్గమ్‌లో పర్యాటకులను పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చంపడం హేయమైన చర్య అని శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్. కోటేశ్వరబాబు, ప్రధాన కార్యదర్శి హరీష్ రాయల్, అన్నారు. శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పెండ్లిమండపం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సమాజానికి పెనుముప్పుగా మారిన తీవ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయకపోతే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. తీవ్రవాదాన్ని అంతమొందించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా పోరాడాలన్నారు.ఇలాంటి దుశ్చర్యలు దేశాన్ని కుదిపేయలేవని మన సైనికుల ధైర్యం, ప్రజల ఐక్యత వాటికి బలమైన సమాధానం విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. పాకిస్తానీలు ఇండియాలో ఎక్కడా ఉండకుండా వెళ్లిపోవాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. దీనిని ప్రపంచ దేశాలు కూడా అమలు చేసి ఉగ్రవాద నిర్మూలనకు భారత దేశానికి సహకరించాలన్నారు. ఉగ్రచర్యలో మృతి చెందిన కుటుంబాలకు మనోధైర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాల్గొన్నారు.

దళిత బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-పలమనేరు: తిరుపతి పట్టణంలో ఓ దళిత మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని జాతీయ మానవ హక్కులు అనుబంధ మహిళా సంఘం నాయకులు చంద్రకళ, సరస్వతి డిమాండ్ చేశారు. అందులో భాగంగా గురువారం పలమనేర్ పట్టణంలో గల మానవ హక్కుల కార్యాలయం నందు శ్రీదేవి అధ్యక్షతన ఈ విషయంపై అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం ముఖ్యఅతిథిగా హాజరైనారని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ ఒక మైనర్ బాలికను మాయ మాటలు చెప్పి అఘాయిత్యానికి పాల్పడడం చూస్తుంటే సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం నలుమూలల రోజుకు ఎక్కడో ఒకచోట మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, వీటన్నిటికీ కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాలే నిదర్శనమని నిలదీశారు. సరస్వతి మాట్లాడుతూ మహిళల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చినా మహిళలకు, చిన్నారులకు రక్షణ లేకుండా, నరరూప రాక్షసులకు కళ్ళు మూసుకుపోయి అత్యాచారాలు హత్యలకు పాల్పడుతున్నారని వారిపై కఠినమైన చట్టాలు ప్రయోగించి శిక్షలు పడే విధంగా చూడాలన్నారు. ఇలాంటి దుర్మార్గులకు న్యాయవాదులు కూడా మంచి మనసుతో బెయిల్ రాకుండా చూడాలని కోరారు. ఈ విషయంలో పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి దుర్మార్గులకు శిక్షలు పడే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మణి, ఆనంద, గంగిరెడ్డి, సర్దార్, రమణ, బాలాజీ పాల్గొన్నారు.

ప్రభుత్వ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారిగా పి. బి బాలసుబ్రమణ్యం

విశాలాంధ్ర-పలమనేరు: ప్రభుత్వ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారిగా చిత్తూరు జిల్లా పలమనేరు కు చెందిన పి.బి..బాలసుబ్రహ్మణ్యం ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు పొణ్యం వేణు ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబులు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ లోని జీవిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నియామక పత్రాన్ని బాలసుబ్రమణ్యంకు ఈ సందర్భంగా అందజేశారు. రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన బాలసుబ్రమణ్యం పలువురు అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన పి.బి. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని కట్టి పెట్టినందుకు రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఔట్సోర్సింగ్ ఉద్యోగిని ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ నాయకులు దూసి భానోజీ రావు,అనిల్ సంయుక్త కార్యదర్శి సుశీల, మస్తాన్ చిత్తూరు జిల్లా నాయకులు జ్ఞాన శేఖర్, రెడ్డి గోపాలు, సురేష్ ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం నశించాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రపంచానికి పెను ప్రమాదకరంగా మారిన వేర్పాటువాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం నశించాలని తెలుగు దేశం పార్టీ బిసి విభాగం నాయకులు ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. కాశ్మీర్ లోని పహల్గమ్ లో జరిగిన ఉగ్రదాడిలో ఏపీ వాసులైన చంద్రమౌళి, మధుసూధనరావులు మరణించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఈరోజు స్థానిక పూసల వీధి కూడలిలో వారి చిత్రపటాల ముందు కొవ్వొత్తులను వెలిగించి నివాళులు అర్పించారు. అనంతరం ఉగ్రవాద దాడి బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని కార్యక్రమంలో పాల్గొన్నవారు మాటిచ్చారు. తదుపరి వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవ సమాజానికి పెను ముప్పుగా పరిణమించిన తీవ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయకపోతే అది మానవ మనుగడను ప్రమాదంలో పడేస్తుందని హెచ్చరించారు. కాబట్టి, ప్రపంచ లోని ఏ ప్రాంతంలో నైనా తీవ్రవాదాన్ని అంతమొందించడానికి ప్రతీ ఒక్కరూ సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం.ఉమేష్ రావు, సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు, పేట బాలాజీ రెడ్డి, రాజేంద్రప్రసాద్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు దొరైరాజ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు సయ్యద్ చాంద్ బాషా, నూర్ మొహమ్మద్, షేక్ రియాజ్, సులేమాన్, బిసి విభాగం నాయకులు భాస్కర్, మణి, వినయ్, మునెయ్య, సోము, చంద్ర, కృష్ణమూర్తి, రఫీ, బిజెపి నాయకులు జలగం ముని, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టు మండలంలో క్యాండిల్ ర్యాలీ

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోడల వద్ద పూతలపట్టు మండల బిజెపి ఆధ్వర్యంలో వ్యతిరేకంగా ఉగ్రవాదుల దృశ్యాలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రసాద్, మండల నాయకులు శంకర్ నాయుడు, సోమశేఖర్ నాయుడు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పహల్గమా ఉగ్ర దాడిలో ప్రాణాలు వదిలిన భారతీయులకు టిడిపి అశ్రునివాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పహల్గమా ఉగ్ర దాడిలో ప్రాణాలు వదిలిన భారతీయులకు టిడిపి నాయకులు కొవ్వొత్తులతో అశ్రు నివాలు అర్పించారు. గురువారం శ్రీకాళహస్తి పట్టణం నందు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్ర దాడిలో అమరులైన అమాయక ప్రజలు, భద్రతా సిబ్బందికి తెలుగుదేశం పార్టీ నాయకులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేశారు. గాయపడిన వారికి త్వరితగతిన ఆరోగ్యవంతులవ్వాలని ఆకాంక్షించారు. దేశ భద్రత కోసం పని చేసే వారి త్యాగం ఎప్పటికీ మరువలేనిదని, ఇటువంటి హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇలాంటి దుశ్చర్యలు దేశాన్ని కుదిపేయలేవని, మన సైనికుల ధైర్యం మరియు ప్రజల ఐక్యత వాటికి బలమైన సమాధానం ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాశ్మీర్ లో మృతి చెందిన వారికి రిక్రియేషన్ క్లబ్ సభ్యులు నివాళులు

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ వద్ద గురువారం రాత్రి 7 గంటలకు కాశ్మీర్ లో హిందువులపై జరిగిన దాడి, మృతులకు రిక్రెషన్ క్లబ్ సభ్యులు నివాళులు అర్పించారు. మృతుల కు ప్రవృత్తులతో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నేషనల్ అవార్డు గ్రహీత లక్కన పల్లె శ్రీనివాసులు రెడ్డి, ఇంటి సంపత్, టికె షణ్ముగం, మాట్లాడుతూ... ఆహ్లాదకర వాతావరణం కోసం విహారయాత్రకు వెళ్లిన యాత్రికులపై పాకిస్తాన్ కి చెందిన ఉగ్రవాదులు దాడి చేసి హేయమైన చర్యగా భావించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇలాంటి ఉగ్రవాదులకు గట్టి చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టి కే షణ్ముగం, చిదంబరం బాబు, మాజీ కౌన్సిలర్,మూర్తి, గణేష్, లాయర్ రెడ్డప్ప, రిటైర్డ్ ఎస్ ఐ సుబ్రహ్మణ్యం రెడ్డి,ఏఎస్ఐ మోహన్, మురళి, ఇంటి సంపత్, గోపాల్, బుజ్జన్న, శ్రీనివాసులు రెడ్డి, శ్యామ్, అనిల్, రిక్రియేషన్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రజకు డిఇఒ సన్మానం

విశాలాంధ్ర-దక్కిలి: దక్కిలి మండలంలోని చాపలపల్లి గ్రామానికి చెందిన కలపాటి ఇంద్రజ 600 మార్కులకు 594 మార్కులు ప్రభుత్వపాఠశాలలోమరియుగురుకుల పాఠశాల విభాగంలో జిల్లా మొదటి స్థానాన్ని సాధించిన ఇంద్రజను వారి నివాసంలో సన్మానించిన జిల్లా విద్యాశాఖ అధికారి.వీరితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,మండల విద్యాశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మధుసూదన్ రావు పార్థివ దేహానికి నివాళులర్పించిన డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-రేణిగుంట: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూదన్ రావు పార్థివ దేహానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురువారం నివాళులర్పించారు. అనంతరం ఆయన రోడ్డు మార్గాన రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం కు చేరుకొని ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్లారు. ఆయనకు జనసేన నాయకులు వీడ్కోలు పలికారు.

డిపిఓ సుధాకర్ రావుకు డిప్యూటీ సిఎంచే ప్రసంశలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ఉత్తమ ప్రసంశలు అందించింది. ఈ క్రమంలో గురువారం చిత్తూరు జిల్లా పంచాయతీ అధికారి కోసూరు సుధాకర్ రావుకు అమరావతిలో డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఉత్తమ అధికారిగా ప్రశంశాపత్రం అందజేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పన్నులు వసూలులో అత్యుత్తమ సేవలకు గాను ఆయనకు ప్రశంసలు వచ్చాయి. ఉత్తమ ప్రశంసలు అందుకున్న డిపిఓకు అధికారులు, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ప్రశంసలు అందజేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

చీలాపల్లి హాస్పిటల్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు జిల్లా గుడిపాల మండల పరిధిలోని చీలాపల్లి ప్రాంతంలో ఉన్న హాస్పిటల్‌ను జిల్లా పోలీసు అధికారి ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్‌లోని వైద్య సదుపాయాలను పరిశీలించి, రోగులకు అందించబడుతున్న సేవలపై ఆసుపత్రి అధికారులతో చర్చించారు, స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో పోలీసు శాఖ తనవంతు పాత్రను పోషించేందుకు సిద్ధంగా ఉందని ఎస్పీ తెలిపారు. ప్రజా ఆరోగ్య భద్రతకూ పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్శనలో హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ శ్రీ ప్రిన్స్, విభాగాధిపతి అలెక్స్, గుడిపాల ఎస్ఐ రామ్మోహన్ మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరులో హెల్మెట్ వినియోగం పై ర్యాలీ

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో గురువారం హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీని జిల్లా పోలీసులు నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఒక హెల్మెట్ మీ జీవితంలోని మరెన్నో ఉదయాలకు మార్గమన్నారు. యాక్సిడెంట్ అంటే బైకు లేదా కారు పడిపోవడం కాదని ఒక కుటుంబం మొత్తం రోడ్డుపై పడిపోవడమని చెప్పారు. మీకోసం ఎదురు చూస్తున్న వాళ్ళ కోసం హెల్మెట్ ఒక భరోసాని తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించి విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా హెల్మెట్ వినియోగం పై చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు రూపొందించిన ప్రత్యేక పాటను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల గురించి జిల్లా కలెక్టర్ ఆరా

విశాలాంధ్ర-తడ: తడ మండల పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ మండలంలోని తడ కండ్రిగ మజరా బోడిలింగాల పాడు గ్రామాన్ని సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయితో కలిసి సంద ర్శించారు. తడకండ్రిగ గ్రామా నికి చెందిన రెవెన్యూ సదస్సు గ్రీవెన్స్‌లో అంద చేసిన మండ లంలోని తడ కండ్రిగ గ్రామపం చాయతీకి చెందిన చిలమత్తూరు నటరాజన్, సుందరం అన్నదమ్ములు చెందిన 13 సెంట్లు పొలానికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం కోసం రెవెన్యూ సదస్సులలో అర్జీ ఇవ్వగా రెవెన్యూ సదస్సులో వచ్చిన సమస్యకు పరిష్కారంగా ఆయన 13 సెంట్లు పొలానికి పట్టాదారు పాసు పుస్తకం అందించారు. రెవెన్యూ సదస్సుల్లో వస్తున్న సమస్యల పరిష్కారం కొరకు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ స్వయంగా వారిని కలిసి పాస్ పుస్తకం అందించారు. ఈ సందర్భంగా సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్ షెడ్, కూరగాయల మార్కెట్ కొరకు గవర్నమెంట్ ల్యాండ్ కావలేనని తడ కండ్రిగ సర్పంచ్ తుమ్మా జయప్రద జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళగా వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఉగ్రదాడి తీవ్రంగా కలచివేసింది

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర-చిత్తూరు: జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టుల పై జరిగిన ఉగ్రదాడి ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు తెలిపారు. జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ప్రాంతంలో ఉన్న పర్యాటకులపై ఉగ్ర మూకలు దాడి చేసిన ఘటన కాశ్మీర్ నే గాక దేశాన్నే కుదిపేయడం పై గురువారం ఓ ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పహల్గాంలో టూరిస్టుల పై జరిగిన ఉగ్రదాడి పిరికిపందల చర్య ఆయన ఖండించారు. ఈ దాడిలో 26 మంది చనిపోవడం, మరికొంత మంది గాయపడటం తనను బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలబడం అభినందనీయమన్నారు. అలాగే ఉగ్రవాదం పై పోరుకు యావత్ దేశం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు.

తిరుమలలో భద్రతా దళాల మాక్ డ్రిల్

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రదాడి నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా తిరుమలలో ఉగ్రవాదులు చొరబడినప్పుడు ఎలా ఎదుర్కోవాలి, భక్తులను ఎలా రక్షించాలి అనే విషయాలను లేపాక్షి సర్కిల్ వద్ద ఉన్న సుదర్శన్ సత్రంలో గురువారం సాయంత్రం భద్రతా దళాల మాక్ డ్రిల్ ద్వారా చేసి చూపారు. అదనపు ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఉగ్రదాడి జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలనే అంశంపై టీటీడీ నిఘా మరియు భద్రతా, సివిల్ పోలీసులకు, రిజర్వు పోలీసులకు, ఆలయ సిబ్బందికి, వైద్య సిబ్బందికి క్షుణ్ణంగా వివరించారు. అసాల్ట్ డాగ్ ఎనిమీ ఎటాక్, రూమ్ ఇన్టర్వెన్షన్ కార్యకలాపాలు చేసి చూపారు. దాదాపు ఒకటిన్నర గంటపాటు ఈ మాక్ డ్రిల్ కొనసాగింది. ఈ మాక్ డ్రిల్ 28 మంది ఆక్టోపస్ కమాండోలు, 25 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, 15 మంది పోలీసులు, 10 ఏపీఎస్పీ సిబ్బంది ఈ మాక్ డ్రిల్‌లో భాగమయ్యారు. ఈ కార్యక్రమంలో వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, డీఎస్పీ విజయ శేఖర్, ఏవిఎస్ఓలు, పోలీసు, ఆక్టోపస్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్టార్ రేటింగ్ సాధించిన ఎంబియు

విశాలాంధ్ర-తిరుపతి: భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన ఇన్నిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసి) నుంచి మోహన్ బాబు విశ్వవిద్యాలయం (ఎంబియు) ఆకట్టుకునే 3.5-స్టార్ రేటింగ్‌ను పొందిందని వర్సిటీ ఛాన్సలర్ మంచు మోహన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గుర్తింపు దేశవ్యాప్తంగా ఈ ర్యాంకింగ్స్ కోసం పాల్గొన్న 481 విశ్వవిద్యాలయాలలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత, స్టార్టప్ సంస్కృతిని పెంపొందించ డంలో అసాధారణమైన నైపుణ్యాన్ని ప్రదర్శించిన కేవలం 39 అత్యున్నత విశ్వ విద్యాలయాల సరసన ఎంబియుని చేర్చింది. ఇక్కడ గమనించవలసినది ఏమిటంటే, ఏ విశ్వవిద్యాలయం కూడా గరిష్టంగా 4.5-స్టార్ స్థాయిని సాధించలేదు. ఆవిష్కరణ కార్యకలాపాలు, పరిశ్రమ సహకారాలు, స్టార్టప్ మద్దతు, జాతీయ హ్యాకథాన్‌లలో పాల్గొనడం, ఇంక్యుబేషన్ సౌకర్యాల ఏర్పాటు వంటి ప్రమాణాలపై విశ్వవిద్యాలయాలను అంచనా వేయడానికి జాతీయంగా గుర్తింపు పొందిన ప్రమాణంగా ఐఐసి రేటింగ్ నిలుస్తోంది. ఎంబియు 3.5-స్టార్ రేటింగ్ సృజనాత్మకత, పరిశోధన మరియు వ్యవస్థాపకత యొక్క అభివృద్ధి చెందుతున్న సంస్కృతిని నిర్మించడానికి దాని అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. విశ్వవిద్యాలయం తమ విద్యార్థులు మరియు అధ్యాపకులను ఆవిష్కరణ సవాళ్లలో పాల్గొనడానికి, నమూనాలను అభివృద్ధి చేయడానికి, వాస్తవ ప్రపంచ పరిష్కారాలకు జీవం పోయడానికి, పరిశ్రమతో సహకరించడానికి ప్రోత్సహిస్తోంది. జాతీయ స్థాయి హ్యాకథాన్‌లు ఆలోచన పోటీలను నిర్వహించడం నుండి వర్ధమాన వ్యవస్థాపకులకు మార్గదర్శకత్వం, ఇంక్యుబేషన్ మద్దతును విస్తరించడం వరకు, ఎంబియు సంవత్సరాలుగా ఆవిష్కరణకు బలమైన పునాదిని నిర్మించింది. ఈ గుర్తింపు ఎంబియుని దేశవ్యాప్తంగా వందలాది సహచర ఇన్స్టిట్యూట్ ల కంటే ముందుగా ఆవిష్కరణ-నేతృత్వంలోని సంస్థల శ్రేష్టమైన బృందంలో ఉంచుతుంది. ఆవిష్కరణ-ఆధారిత విద్యను నడిపించడంలో తమ కమ్యూనిటీలో వ్యవస్థాపక ఆలోచనను ప్రోత్సహించడంలో ఎంబియు నిర్మాణాత్మక నిరంతర ప్రయత్నాలకు ఈ రేటింగ్ నిదర్శనంగా నిలుస్తుంది.

వైఎస్ జగన్‌ను కలిసిన తిరుపతి రూరల్ ఎంపీటీసీలు

-ఇటీవల జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో విజయంపై అభినందనలు

-మోహిత్ రెడ్డికి వెన్నుదన్నుగా నిలబడాలని సూచించిన జగన్

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరుపతి రూరల్ మండలంకు చెందిన ఎంపీటీసీలు,సర్పంచ్ లతో పాటు పలువురు పార్టీ ముఖ్య నాయకులు గురువారం కలిశారు.ఇటీవల జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి నిజాయతీగా నిలబడి మద్దతు తెలిపిన ప్రతి ఒక్క ఎంపీటీసీని జగన్ అభినందించారు.అంతకు ముందు ఎంపీటీసీలను స్థానిక కూటమి పార్టీల నేతలు ఎలా ప్రలోభపెట్టారు అన్న విషయాలను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జగనన్నకు వివరించారు. అనంతరం జగన్ ప్రతి ఒక్క ఎంపీటీసీ త్యాగాన్ని గుర్తు చేసుకుని అధికార పార్టీ నేతలు ఎన్నిరకాలుగా ప్రలోభాలకు గురిచేసినా పార్టీ కోసం గట్టిగా నిలబడి పార్టీ అభ్యర్థికి మద్దతు తెలపడం శుభ పరిణామన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో చంద్రగిరిని మళ్లీ వైఎస్ఆర్ సీపీ ఖాతాలోకి తీసుకురావాలని, అప్పటి వరకు వీరోచితంగా పోరాడాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి గ్రామ స్థాయిలో ప్రజలకు తెలియపరచాలన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడుగా మీ అందరికీ సుపరిచితుడుగా కష్టపడటానికి సిద్ధంగా వున్నాడని, అతనికి అండగా నిలబడాలన్నారు. అనంతరం పలువురు ఎంపీటీసీలు జగనన్న వద్దకు వెళ్లి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తమకు అన్ని విధాలుగా అండగా నిలబడ్డాడని,ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటారని ఆయన నాయకత్వంలో పార్టీ బలోపేతానికి పనిచేస్తామన్నారు.అనంతరం సర్పంచ్‌లు, పార్టీ నేతలతో కూడా జగన్ ఆత్మీయంగా మాట్లాడుతూ చెవిరెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న మీరంతా పోరాటయోధులన్న విషయం తమకు తెలుసునని చెబుతూ అందరినీ అభినందించారు. చివరగా తిరుపతి రూరల్ ఎంపీపీగా గెలిచిన మూలం చంద్రమోహన్ రెడ్డిని అభినందించారు.